

అటవీ విస్తీర్ణం పెంచేందుకు కృషి

జిల్లా అటవీ శాఖాధికారి రవీంద్ర ధామా

జీలుగుమిల్లి: అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు కృషి చేస్తానని జిల్లా అటవీ శాఖాధికారి రవీంద్రధామా తెలిపారు. సోమవారం సాయంత్రం మండలంలోని కామయ్యపాలెం బీట్ పరిధిలోని రావిచ్చగూడెం అటవీ ప్రాంతంలో 10 హెక్టార్ల విస్తీర్ణంలో రెండు సంవత్సరాల క్రితం వేసిన మరుజాతి ప్లాంటేషన్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్లాంటేషన్‌లోని మొక్కలు సజావుగా పెరుగుతుండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీశాఖ పరిధిలో ఉన్న ప్లాంటేషన్‌లను పెంచి అడవిని విస్తరింపజేయనున్నామన్నారు. కొత్త ప్లాంటేషన్‌కు అటవీ శాఖ భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్ డిఎఫ్ఓ వెంకటసుబ్బయ్య, జంగారెడ్డిగూడెం ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎస్.కె.వలీ, సెక్షన్ అధికారి దినేష్, బీట్ అధికారులు మారేష్, ఏసు పండు, రాఘవులు పాల్గొన్నారు.

రైతు కష్టం.. నీటి పాలు..!



నూజివీడు బైపాస్ రోడ్డులో వరద ఉధృతికి దెబ్బతిన్న పొలం

అన్నదాతకు దెబ్బమీద దెబ్బ
ప్రస్తుత ఖరీఫ్‌లో రెండుసార్లు విరుచుకుపడిన విపత్తులు
జులై వరదలకు రెండు జిల్లాల్లో రూ.11 కోట్ల వరకూ పంటనష్టం
ప్రస్తుత వర్షాలకు 14 వేల ఎకరాల్లో పంట ముంపులోనే
నూజివీడు డివిజన్‌లోనే ఆరు వేల ఎకరాల్లో పంటకు ముప్పు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

అన్నదాత కష్టం వరదల పాలవుతోంది. ప్రస్తుత ఖరీఫ్‌లో అన్నదాతకు దెబ్బమీద దెబ్బ అన్నట్లు పరిస్థితి తయారైంది. ఇప్పటికే రెండుసార్లు భారీవర్షాలు, వరదలతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వేలాది ఎకరాల్లో పంట నష్టపోయిన అన్నదాత కోలుకోలేని స్థితిలోకి కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వం చెబుతున్న పంటనష్టం లెక్కలకు, క్షేత్రస్థాయిలో పరిస్థితికి పొంతన లేకుండా పోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అల్పపీడన ప్రభావంతో రెండు రోజులపాటు జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో వేలాది ఎకరాల్లో వరి పంట ముంపునకు గురైంది. ఆదివారం మధ్యాహ్నం నుంచి వర్షం ఆగడంతో జిల్లా ప్రజానీకం కొంత ఊపిరి పీల్చుకున్నా ఆకాశం మేఘావృతమై ఉండటంతో లోలోన భయాందోళనకు గురవుతోంది. జులైలో విరుచుకుపడిన గోదావరి వరదలు, భారీ వర్షాలకు రెండు జిల్లాల్లో పెద్దఎత్తున నాట్లు, నారుమడులు నీట మునిగాయి. రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. నాట్లు నాటి 30 రోజులు దాటితేనే నష్టం కింద నమోదు చేయడంతో వేలాది మంది రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పంటనష్టం నమోదు చేసిన అనంతరం పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు 13 వేల ఎకరాల్లో నాట్లు దెబ్బతిన్నట్లు తేల్చారు. రైతులకు పంట నష్టపరిహారం కింద రూ.పది కోట్లు ఇవ్వాల్సి ఉందని జిల్లా వ్యవసాయాధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఏలూరు జిల్లాలో దాదాపు 400 ఎకరాల వరకూ పంటనష్టం వాటిల్లిందని, రూ.కోటి వరకూ పరిహారం కింద రైతులకు అందించాలని తేల్చారు. దెబ్బతిన్న పంటలకు సంబంధించి పరిహారం ఇంకా రైతులకు అందనే లేదు. మరోసారి వరదలు, వర్షాలు విరుచుకుపడ్డాయి. దీంతో మరోసారి పెద్దఎత్తున పంటలు దెబ్బతిన్నాయి.

రెండు జిల్లాల్లో 14 వేల ఎకరాల్లో పంట ముంపులోనే

అల్పపీడన ప్రభావంతో రెండు రోజులపాటు రెండు జిల్లాలను వర్షాలు ముంచెత్తాయి. దీంతో నూజివీడులో పెద్దచెరువుకు గండిపడి చుట్టుపక్కల ప్రాంతాలు, పంటపొలాలు ముంపునకు గురయ్యాయి. పెదపాడు, ఆగిరిపల్లి, చాట్రాయితోపాటు పలు మండలాల్లో వరి పంట దెబ్బతింది. ఏలూరు జిల్లాలో 12 వేల ఎకరాల్లో పంటలు ముంపునకు గురైంది. దానిలో వరి పంట 9,950 ఎకరాలు ఉండగా, మినుము 1,585 ఎకరాల్లోనూ, మొక్కజొన్న, చెరకు, పెసలు, పత్తి, వేరుశెనగ వెయ్యి ఎకరాల్లో ఉన్నాయి. ఒక్క నూజివీడు డివిజన్‌లోనే వరి పంట ఆరు వేల ఎకరాల్లో ముంపులో ఉన్నట్లు అధికారులు ప్రాథమిక అంచనాల్లో తేల్చారు. వర్షాలకు పశ్చిమగోదావరి జిల్లాలో 2,120 ఎకరాల్లో వరిపంట ముంపులో ఉన్నట్లు ప్రాథమిక అంచనాల్లో తేల్చారు. పూర్తిస్థాయిలో దెబ్బతిన్న పంటలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నారు. 30 శాతంలోపు దెబ్బతిన్న పంటలను పరిగణనలోకి తీసుకోవడం లేదు. జులైలో కురిసిన వర్షాలకు నారుమడులు దెబ్బతినడంతో ఆగస్టు గడిచినా ఇంకా ఖరీఫ్ నాట్లు పూర్తి కాలేదు. రెండు జిల్లాల్లో దాదాపు నాలుగు లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేసేందుకు సిద్ధమవ్వగా ఇంకా పదిశాతం నాట్లు వేయాల్సి ఉంది. వరుస విపత్తులతో రైతులు విలవిలలాడుతున్నారు. తమ్మిలేరు, బుడమేరు, రామిలేరు ఉధృతంగా పొంగి ప్రవహిస్తుండటంతో కొల్లేరులో వరద నీరు పోటెత్తే పరిస్థితి ఏర్పడింది. దీంతో కొల్లేరును ఆనుకుని ఉన్న కైకలూరు, ఉండి, ఉంగుటూరు, దెందులూరు నియోజకవర్గాల్లోని పొలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం పొంచి ఉంది. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

వరద తగ్గుముఖం

అల్పపీడన ప్రభావంతో గడిచిన శుక్ర, శనివారాల్లో కురిసిన వర్షాలతో జిల్లా ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తమ్మిలేరు పొంగిపొర్లడంతో శనివారపుపేట కాజ్‌వేపై రాకపోకలను నిలిపివేశారు. వరద నీరు తగ్గకపోవడంతో సోమవారం రాత్రికి కూడా రాకపోకలు పునరుద్ధరించలేదు. రామిలేరు పొంగి పెదపాడు మండలంలో అప్పనవీడు ప్రాంతాన్ని ముంచెత్తింది. జాతీయ రహదారిపై సైతం మోకాళ్లలోతు నీరు పారింది. వరద నీరు తగ్గడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. నూజివీడులో పెదచెరువుకు గండిపడి చుట్టుపక్కల ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. వరదనీరు తగ్గి పరిస్థితి సాధారణ స్థితికి చేరుకోవడంతో అక్కడి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. డెల్టాలోనూ వరద ఉధృతి తగ్గి ముంపులోంచి పంట పొలాలు బయటపడుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆది, సోమవారాల్లో పెద్దగా వర్షం కురవకపోవడంతో పరిస్థితి కొంత మెరుగ్గా కనిపిస్తోంది.

బకాయి వేతనాలివ్వాలని స్కూల్ శానిటేషన్ వర్కర్ల ధర్నా



నినదిస్తున్న శానిటేషన్ వర్కర్లు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్స్ (టాయిలెట్ క్లీనర్స్) తమకు రావాల్సిన ఐదు నెలల బకాయి వేతనాలు రూ.4.45 కోట్లు తక్షణమే ఇప్పించాలని కోరుతూ ప్రభుత్వ పాఠశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాకు యూనియన్ జిల్లా కన్వీనర్ కె.విజయలక్ష్మి అధ్యక్షత వహించగా ఈ ధర్నానుద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, ఉపాధ్యక్షులు బి.సోమయ్య, వేలేరుపాడు నాయకులు ఎం.దుర్గారావు మాట్లాడుతూ స్కూల్ శానిటేషన్ వర్కర్స్ నెలకు రూ.6 వేల నామమాత్రపు వేతనంపై పని చేస్తున్నారని, అది కూడా ఐదు నెలలుగా చెల్లించకపోవడం దారుణమని అన్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి బకాయి వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు పివి.నరసింహారావు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ చిరుద్యోగుల పట్ల ప్రభుత్వం కనికరం చూపించకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమానికి పి.దుర్గ, గౌసియా, ఎం.దుర్గ, లక్ష్మిబాలాజీ (ఏలూరు), రూతు, వరలక్ష్మీ (పెదపాడు), సూర్యకుమారి, స్వప్న (దెందులూరు), అనంతలక్ష్మి, సత్యవతి (కైకరం), మార్తమ్మ, సుజాత (వేలేరుపాడు), విజయలక్ష్మి (ముదినేపల్లి) తదితరులు నాయకత్వం వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిఆర్ఒ, డిఇఒలకు అందజేశారు. ఈ సందర్భంగా డిఇఒ అబ్రహం మాట్లాడుతూ వారం రోజుల్లో జీతాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

5 పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలో భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన గ్రామాల్లోని పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శర్మిష్ఠ చెప్పారు. నూజివీడులోని జెడ్‌పి గరల్స్ హైస్కూల్, బోయ్స్ హైస్కూల్, ఎంపిపి ఎలిమెంటరీ పాఠశాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. పెదపాడు మండలం అప్పనవీడు, గోగుంటల్లోని పునరావాస కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని, మొత్తం ఎనిమిది మంది వైద్యాధికారులు, 45 మంది వైద్య సిబ్బంది ఇప్పటి వరకు 390 మంది ప్రజలకు వైద్య సేవలందించారని తెలిపారు.

స్పిల్‌వే నుండి 5,16,058 క్యూసెక్కులు విడుదల

ప్రజాశక్తి - పోలవరం

తుపాను ప్రభావం వల్ల ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఉప నదులు, కొండవాగుల జలాలతో గోదావరి నీటిమట్టం సోమవారం పెరిగింది. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే నుండి అదనంగా వస్తున్న 5,16,058 క్యూసెక్కుల వరద నీటిని అధికారులు దిగువకు విడుదల చేశారు. స్పిల్‌వే ఎగువన 30.190 మీటర్లు, స్పిల్‌వే దిగువన 21.130 మీటర్లు నీటిమట్టం నమోదైనట్లు ప్రాజెక్టు ఇఇలు పి.వెంకటరమణ, మల్లికార్జునరావు తెలిపారు. గోదావరి నీటిమట్టం పెరగడంతో పట్టిసీమ ఆలయం చుట్టూ నీటమునిగింది. ఎల్ఎన్‌డిపేట కొవ్వాడ రిజర్వాయర్ నుండి ఆదనంగా వస్తున్న 260 క్యూసెక్కుల జలాలను దిగువకు విడుదల చేసినట్లు, రిజర్వాయర్ నీటిమట్టం 89.70 మీటర్లు నమోదైనట్లు సిబ్బంది సత్యనారాయణ తెలిపారు.

విజయవాడ వరద బాధితులకు ఆహార పొట్లాలు, పాలు

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

విజయవాడ వరద బాధితులకు ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ నుండి తయారు చేయించి పంపిస్తున్న ఆహార పదార్థాలతో కూడిన లారీని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంఎల్ఎ బడేటి చంటి పర్యవేక్షణ లో విజయవాడలో వరదల్లో చిక్కుకున్న బాధితులకు ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ నుండి పూటకు పది వేల మందికి భోజనాలు తయారు చేయించి పంపిస్తున్నామన్నారు. సోమవారం మధ్యాహ్నానికి అవసరమైన భోజనాలు ఉదయమే పంపామన్నారు. రాత్రి 11 గంటల నుండి కమిషనర్ భానుప్రతాప్, అదనపు కమిషనర్ సిహెచ్. చంద్రయ్య దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారన్నారు. శానిటేషన్ పనుల నిమిత్తం కార్పొరేషన్ నుండి 150 మంది సిబ్బందిని విజయ వాడ పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిఇ కొండలరావు, పిఒ కృష్ణమూర్తి, కార్పొరేటర్లు జున్నూరు కనకనరసింహారావు, సబ్బన శ్రీనివాసరావు, దేవరకొండ శ్రీనివాసరావు, నున్న కిషోర్, ఈదిపల్లి పవన్, దారపు తేజ పాల్గొన్నారు.

లక్షా 25 వేల ఆహార ప్యాకెట్లు, 50 వేల రొట్టెల ప్యాకెట్లు

జిల్లా నుండి విజయవాడకు ఒక లక్షా 25 వేల ఆహార ప్యాకెట్లు, 50 వేల రొట్టెల ప్యాకెట్లను జిల్లా యంత్రాంగం సోమవారం పంపించింది. ఏలూరులోని గోకుల్ కళ్యాణ మండపంలో సోమవారం



ఆహారం తయారీని పరిశీలిస్తున్న కలెక్టర్

ఉదయం 50 వేల ఆహార ప్యాకెట్లు సిద్ధం చేయగా, పత్తేబాదలోని ఉండవల్లి అపార్టుమెంట్ వద్ద మరో 75 వేల ఆహార ప్యాకెట్లను సిద్ధం చేసి విజయవాడ ప్రత్యేక వాహనంలో తరలించారు. ఈ పనులను డిపిఒ తూతిక శ్రీనివాస్, ఏలూరు ఆర్‌డిఒ ఖాజావలీ, డిఆర్‌డిఎ పీడీ విజయరాజు, సివిల్ సప్లయీస్ డిఎం మంజుభార్గవి దగ్గరుండి పర్యవేక్షించారు. సోమవారం ఉదయమే లక్షా 20 వేల పాల ప్యాకెట్లను తరలించారు.

ఆగిరిపల్లి: విజయవాడ వరద బాధితులకు ఆగిరిపల్లి గ్రామ ప్రముఖులు పొన్నం వెంకట లక్ష్మణరావు, తహాశీల్దార్ పిఎన్‌వి.ప్రసాద్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తుల



జెండా ఊపి ఆహార పొట్లాల తరలింపును ప్రారంభించిన మేయర్ నూర్జహాన్ పెదబాబు

సహకారంతో నాలుగు వేల మందికి సోమవారం మధ్యాహ్నం వెజ్ బిర్యానీ ప్యాకెట్లు తరలించారు. అనంతరం సాయంత్రం రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఆరు వేల మందికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పొన్నం వెంకట లక్ష్మణరావును, రెవెన్యూ సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

పోలవరం: విజయవాడలో వరద సహాయక చర్యలకు పోలవరం రెవెన్యూ అధికారులు సోమవారం ప్రత్యేక వాహనాలపై బోట్లు తరలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గూటాల నుండి రెండు బోట్లను పంపినట్లు తహాశీల్దారు సాయిరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహాశీల్దారు ప్రసాద్, విఆర్ఒలు వెంకటేశ్వరరావు, కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ బృందం

ప్రజాశక్తి - ఉంగుటూరు



కళాశాలకు విచ్చేసిన న్యాక్ బృందం

ఉంగుటూరు మండలం నారాయణపురంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (ఎన్ఎసిసి) అధికారులు సోమవారం తనిఖీ చేశారు. ఈ కళాశాలకు ప్రస్తుతం న్యాక్ 'బి' హోదా ఉంది. మౌలిక వసతులు పరిశీలించి అర్హతలను పరిశీలించి పదోన్నతి ఇవ్వడానికి అధికార బృందం రెండు రోజులపాటు అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించనుందని ప్రిన్సిపల్ టికె.విశ్వేశ్వరరావు తెలిపారు. ప్రొఫెసర్ అమితాబ్ సక్సేనా, ఎన్‌విఆర్.జ్యోతికుమార్, డాక్టర్ మీనాక్షి వైఖల్ ఈ బృందంలో ఉన్నారు బృందానికి సర్పంచి అలకనంద, ఎంపిపి శ్రీలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యురాలు జయలక్ష్మి, కళాశాల పూర్వ విద్యార్థులు, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు న్యాక్ బృందానికి స్వాగతం పలికారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఈపూరి సత్యనారాయణ, సాగిరాజు జానకిరామరాజు, బొమ్మిడి అప్పారావు, ఆదిరెడ్డి సత్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. కళాశాల అభివృద్ధిని ఏడు కేటగిరీల్లో మదింపు చేసి న్యాక్ బృందం గ్రేడ్ ఇవ్వనుందని ప్రిన్సిపల్ వివరించారు.

అధైర్య పడకండి.. అండగా ఉంటాం

ఎంఎల్ఎ చింతమనేని

పెదపాడు: రైతాంగం అధైర్య పడకండి.. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా మీకు అండగా ఉంటుందని వరదల వల్ల నష్టపోయిన రైతాంగానికి దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్ భరోసా ఇచ్చారు. భారీ వర్షాలు, వరద ముంపు వల్ల మండలంలో దాదాపు 3 వేల ఎకరాల పంటకు పూర్తి నష్టం వాటిల్లింది. నష్టపోయిన ప్రతిఒక్క రైతుల గణాంకాలు ప్రభుత్వానికి నివేదించేలా అధికారులు చర్యలు చేపట్టాలి. మండలంలోని పలు గ్రామాల్లో వరద ముంపుకు గురైన పంట పొలాలను సోమవారం ఉదయం నియోజకవర్గ కూటమి నాయకులు, రైతులు, అధికార యంత్రాంగంతో కలిసి ఆయన పరిశీలించారు.

పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా యువకుల రక్తదానం

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఏలూరులో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఏలూరులో ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో భారీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి, జనసేన జిల్లా ఎన్నికల కన్వీనర్ రాఘవయ్య చౌదరి, మాజీ డిప్యూటీ మేయర్ సిరిపల్లి హాజరయ్యారు. తొలుత పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికుల సమక్షంలో కేక్ కట్‌చేసి పవన్ కళ్యాణ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరు నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, టిడిపి నాయకులు కొట్టు మనోజ్, ఆర్నేపల్లి తిరుపతి రావు, జనసేన నాయకులు సరిది రాజేష్, దోనేపూడి లోవరాజు, ఎట్రించి ధర్మేంద్ర, కందుకూరి ఈశ్వరరావు, బొత్స మధు, వీరంకిపండు, రెడ్డి గౌరీ శంకర్ పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యాన..

ఏలూరు అర్బన్: పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ బివి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలోని దెందులూరు, ఉండ్రాజవరం, కవ్వకుంట, విజయరాయి, గాలాయిగూడెం, మర్రిబంధం గ్రామాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలలో 180 మంది పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రక్తదాన శిబిరాలలో ముఖ్య అతిథులుగా పాల్గొని రక్తదాతలను ప్రోత్సహించిన ఏలూరు ఎంఎల్ఎ బడేటి రాధాకృష్ణయ్య, దెందులూరు ఎంఎల్ఎ చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎంఎల్ఎ పచ్చమట్ల ధర్మరాజు, జనసేన నాయకులు నారా శేషు, ఘంటసాల వెంకటలక్ష్మి, కొఠారు ఆదిశేషు, పెద్ద ఎత్తున రక్తదానం చేసిన పవన్ కళ్యాణ్ అభిమానులకు, జనసేన కార్యకర్తలకు అభినందనలు తెలిపారు.

భీమడోలు : పవన్ కళ్యాణ్ పుట్టినరోజు పురస్కరించుకొని మండలంలోని జనసేన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సోమవారం పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు పాల్గొనగా, అతిథిగా పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వట్టిపవన్ హాజరయ్యారు. భీమడోలు, కురెళ్లగూడెం గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో భీమడోలు సొసైటీ మాజీ అధ్యక్షులు గన్ని నాగగోపాలరావు పాల్గొన్నారు. భీమడోలు కార్యక్రమాలను జనసేన మండల నాయకులు పత్తి మదన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పూళ్ల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వృద్ధులకు దుస్తులను పంపిణీ చేశారు. భీమడోలులో పత్తి మదన్ ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డు మరమ్మతు పనులను ఎంఎల్ఎ పరిశీలించి మరమత్తు పనుల్లో పాల్గొన్నారు. స్థానిక స్వచ్ఛంద సంస్థ సత్యం ఫౌండేషన్ తరపున భీమడోలు గ్రామ పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు రైన్ కోట్లు, ఇతర సామాగ్రి పంపిణీ చేశారు. ఎన్ఆర్ఐ పూజారి రాకేష్ ఆర్థిక సహాయంతో విద్యార్థులను ప్రోత్సహించే క్రమంలో భీమడోలు హైస్కూల్లో గత పదవ తరగతి పరీక్షలకు హాజరై అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థికి దాత తరపున షీల్డ్, రూ.3 వేల నగదును ఎంఎల్ఎ అందజేశారు. పాతూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుండుగొలను గ్రామంలో జనసేన నాయకులు వగ్వాల భాస్కర్, కాశీ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని వికలాంగులకు బి య్యం, పండ్లు పంపిణీ చేశారు. జనసేన పార్టీ పతాకాన్ని ఎగరవేశారు.

జీలుగుమిల్లి : మండల కేంద్రంలో పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను కూటమి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు హాజరై కేక్ కటింగ్ చేశారు. అనంతరం జనసేన జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు కరాటం సాయి, జి.రవికుమార్, టిడిపి, జనసేన మండల అధ్యక్షులు ఎస్.సాయి, పి.రాము, కూటమి నాయకులు సాంబ, సతీష్ రెడ్డి, సాయి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎంఎల్ఎ

టి.నరసాపురం: నియోజకవర్గంలో ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు తెలిపారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా కూటమి నేతలు హైస్కూల్ సెంటర్‌లో ఘనస్వాగతం పలికారు. అనంతరం చినగుర్వాయిగూడెం, ప్రధాన సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి, ఎంపిడిఒ కార్యాలయం వద్ద జగజ్జీవన్ రావు విగ్రహానికి ఎంఎల్ఎ చిర్రి బాలరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముత్యాలమ్మ పెటలో ముత్యాలమ్మ గుడిని సందర్శించి మొక్కు తీర్చుకున్నారు. స్థానిక శివాలయంలో మండల కన్వీనర్ అడపా నాగరాజు, ప్రోగ్రాం కమిటీ ఛైర్మన్ సిహెచ్ నవీన్, కమిటీ సభ్యులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన 20 కేజీల కేక్ కట్ చేశారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ క్యాంపు, ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించారు. అదేవిధంగా ప్రధాన సెంటర్‌లో జనసేన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గండిగూడెం గ్రామానికి చెందిన 20 మందిని జనసేనలోకి జాయిన్ అయ్యారు. అనంతరం మండలంలోని బొర్రంపాలెంలో జనసేన జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎన్‌డిఎ కూటమి సమన్వయంతో నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గంతో పాటు మండలాన్ని కూడా అభివృద్ధి చేస్తానన్నారు. జనసేన నాయకులు కరాటం సాయి, గడ్డమడుగు రవికుమార్, అడపా నాగరాజు, సిహెచ్.నవీన్, నాయుడు రామకృష్ణ రావు గౌడ్, హరిబాబు పాల్గొన్నారు.

రాజశేఖర్‌రెడ్డికి ఘన నివాళులు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

మండలంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి వైసిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాజీ హోంమంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మాజీ ప్రధాన కార్యదర్శి చెలికాని రాజబాబు, మండల కార్యదర్శి ప్రతాప్, శ్రీనివాసరావు, ఎంపిపి బొండాడ మోహిని, వెంకన్న బాబు, ఎంపిటిసి, జడ్‌పిటిసి చిగురుపల్లి శామ్యూల్ 1, రుద్ర సూర్య కళ వెంకట శివాజీ, మండల యూత్ ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ పెద్దిరెడ్డి పద్మజ్యోతి, శ్రీనివాస్, ప్రేమ, పార్టీ ప్రెసిడెంట్ అచ్యుత ఏసుబాబు, పంచాయతీ బోర్డు మెంబర్ దూలపల్లి ప్రసాద్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

చింతలపూడి : వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల పాలిట దేవుడు, అపర భగీరధుడు, పోలవరం ప్రాజెక్ట్ మొదలు పెట్టి ఎన్నో లక్షల మంది రైతుల పొలాలకు నీరు అందిచాడని వైసిపి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయరాజు అన్నారు. మండలంలోని చింతలపూడి ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో వైఎస్ఆర్ 15వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జగ్గవరపు జానకిరెడ్డి, జడ్‌పిటిసి మొలుగుమాటి నీరజ సుధాకర్, ఎంపిపి రాంబాబు, సిటీ మెడికల్ దుర్గారావు, మిరియాల దిలీపు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

ఉంగుటూరు: వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండలంలోని కైకరంలో ప్రజాసంఘాల కార్యాలయం వద్ద భారీ వర్షాలు-పంట నష్టాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు, జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు మాట్లాడారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల జిల్లాలో అనేక ప్రాంతాలలో పంటలు ముంపునకు గురై అన్నదాతలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి, కూరగాయలు, మినుము, పెసర తదితర పంటలకు నష్టం వాటిల్లిందని చెప్పారు. పంట నష్టాలను వెంటనే నమోదు చేసి, రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. పంటనష్టాల నమోదు నిబంధనలు రైతుల పాలిట శాపంగా ఉన్నాయన్నారు. నిబంధనలు సవరించి పంట వేసి ఎన్ని రోజులైనా, ఎంత మేరకు నష్టం జరిగినా, ఇ క్రాప్‌తో నిమిత్తం లేకుండా పంట నష్టాలు నమోదు చేయాలన్నారు. ఇన్ పుట్ సబ్సిడీ, పంటల బీమా పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

కొల్లేరును పరిశీలించిన ఎంఎల్‌సి జయమంగళ

మండవల్లి: కొల్లేరులో చేరుతున్న వరద నీటిని దిగువకు ప్రవహించేలా చేసి కొల్లేరు గ్రామాలను ముంపు బారిన పడకుండా చర్యలు చేపట్టాలని ఎంఎల్‌సి జయమంగళ వెంకటరమణ కోరారు. పెదట్లగాడి వంతెన వద్ద కొల్లేరును ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో నాలుగు రోజులుగా ఎడతెరపి లేని వర్షాలు కురిశాయని అన్నారు. అయితే ఎగువ ప్రాంతాల నుంచి వర్షపు నీరు పలు డ్రెయిన్ల ద్వారా ప్రవహిస్తూ వచ్చి కొల్లేరులో చేరడంతో కొల్లేరు నీటిమట్టం రోజురోజుకి పెరుగుతుందని అన్నారు. ఇప్పటికే పెద్ద అడ్లగాడి వంతెన వద్ద మేట వేసిన గుర్రపు డెక్క నీటి ప్రవాహానికి అడ్డుపడడంతో సిద్ధాంతం పెద్దట్లగాడి రహదారిపై నాలుగు చోట్ల వర్షపు నీరు ప్రవహిస్తుందని, అందువల్ల రాకపోకలను పూర్తిస్థాయిలో నిలిపివేయడం కూడా జరిగిందని అన్నారు. ఇంకా అధిక మొత్తంలో ముంపునీరు కొల్లేరులోకి చేరే పరిస్థితులు ఉండడంతో ముంపునీరు దిగువకు ప్రవహించేలా పెద్ద అట్లగాడి వంతెన వద్ద మేటవేసుకుపోయిన తూడుతో కూడిన గుర్రపుడెక్కను వెంటనే తొలగించాలని ఆయన తెలిపారు. వెంటనే అధికారులు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వర్షపు నీటిని అంచనావేసి, దిగువ ప్రాంతానికి వెళ్లేలా చర్యలు చేపట్టి, లంక గ్రామాలను ముంపు బారి నుంచి కాపాడాలని ఆయన కోరారు. గ్రామస్తుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా బోట్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

ఘనంగా పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు



కామవరపుకోట : ర్యాలీ నిర్వహిస్తున్న జనసేన, టిడిపి నాయకులు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుక స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జనసేన నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కుంటం స్వర్ణలత, టిడిపి యువ నాయకుడు ఓం ప్రకాష్ చౌదరి, కూటమి నాయకులు అంజిబాబు, బలరాం, శివ, గిరి, మాణిక్యం, శేషు, సత్తిబాబు, బాబీ పాల్గొన్నారు.

ముసునూరు: మండల కేంద్రమైన ముసునూరు రావిచెట్టు సెంటర్ వద్ద పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, కేకు కట్ చేసి, స్వీట్లు యువకులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గిరి గోపి, కొల్లి పోతురాజు, పవన్, గిరి శ్రీను, సాయి, వీరయ్య, అనిల్, నాగబాబు, స్వామి, పండు, కొల్లి శ్రీను, సుంకర నారాయణ, సుంకర చంటి, రంగారావు, బాబు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

చింతలపూడి : ప్రజల సంక్షేమ కోసం, ప్రజలకు మంచి పరిపాలన అందించాలనే లక్ష్యంతో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని చింతలపూడి జనసేన మండల అధ్యక్షులు చిదరాల మధుబాబు అన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా చింతలపూడి ప్రభుత్వాసుపత్రిలో రోగులకు ఫ్రూట్స్, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం చింతలపూడి బాలికల సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులకు అవసరమైన ట్యూబ్లైట్లు, ఫ్యాన్లు అందజేశారు. అనంతరం మోడల్ కాలనీలో మొక్కలు నాటారు. ప్రగడవరం జనసేన అధ్యక్షులు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

నిడమర్రు : మండలంలో పవన్ కళ్యాణ్ పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలోనూ, చెరువుగట్టుపై మొక్కలు నాటారు. గ్రామంలో ఉన్న ఎస్‌సి బాలికల వసతి గృహంలో విద్యార్థులకు దుప్పట్లు, చాక్లెట్లు, బిస్కెట్లతోపాటు వసతిగృహానికి అవసరమైన సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

కొయ్యలగూడెం: పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జన సైనికులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పలు ఆసుపత్రులలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.

చాట్రాయి : పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మందపాటి బసవా రెడ్డి, టిడిపి మండల నాయకుడు బొట్టు లక్ష్మణరావు, జనసేన మండల నాయకుడు తుమ్మల జగన్ కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు పంచారు. అనంతరం టపాసులు కాల్చి ఆనందాన్ని పంచుకున్నారు. జనసేన నాయకులు పాల్గొన్నారు.

జన సైనికుల రక్తదానం

నూజివీడు టౌన్ : మండలంలోని మర్రిబంధం గ్రామంలో జనసైనికులు రక్తదానం చేశారు.

నూజివీడులో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా వరద బాధిత కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, 2 వేల మొక్కలను జనసేన సమన్వయ కర్త బర్మా ఫణి బాబు పంపిణీ చేశారు.

ముదినేపల్లి: మాజీ ఎంఎల్‌సి సభ్యులు కమ్మిలి విట్టల్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి కేక్ కట్ చేసి, అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ముదినేపల్లిలోని గురజ రోడ్ జంక్షన్ వద్ద పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పోలవరం : ప్రభుత్వ సామాజిక వైద్య, ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మహాత్మాగాంధీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు.

దెందులూరు: దెందులూరు పదవ వార్డ్ నాలుగు కూడలి సెంటర్లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించి, రక్తదాన శిబిరాన్ని జనసేన ముఖ్య నాయకులు కొటారు ఆదిశేషు, లక్ష్మీ దంపతులు ప్రారంభించారు. జనసేన నాయకులు కలపాల తిరుపతి వాసు, ఆవాల రాజు పాల్గొన్నారు.

కామవరపుకోట : పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా వైభవంగా జనసేన, టిడిపి నాయకులు భారీ ర్యాలీతో నిర్వహించారు. అనంతరం కొత్తూరు బస్టాండ్ దగ్గర కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ మాట్లాడారు. మాజీ ఎంఎల్ఎ ఘంటా మురళీ, జనసేన చింతలపూడి ఇన్‌ఛార్జి మేక ఈశ్వరయ్య, జనసేన మండల కన్వీనర్ షేక్ వలి, టౌన్ అధ్యక్షుడు బొబ్బిలి వీరబాబు, మాజీ సర్పంచి ఘంటా సత్యంబాబు, వజీర్ ఖాన్, సిరిగినేటి వెంకన్నబాబు, మున్నంగి శ్రీను, సర్పంచులు పసుమర్తి పార్థసారథి, వేముల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పలుచోట్ల వైఎస్ఆర్ వర్ధంతి

ముసునూరు: మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మండలంలోని 16 గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని వైసిపి నాయకులు రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, కేక్ కట్ చేసి, నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. కంబాల దాసు, కంబాల రాంబాబు, పేరంకృష్ణ, వరికూటి ప్రతాప్, గుంటూర రంగారావు, మానికల గంగాధర్ రావు, కంచర్ల దుర్గారావు, తులిమెలి సుబ్బారావు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం: మండలంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

ఏలూరు సిటీ: వైసిపి జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు, వైసిపి నాయకులు కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, మామిళ్ళపల్లి జయప్రకాష్, పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి పలువురు వైసిపి నాయకులు వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలదండలు వేసి, జోహార్ వైఎస్ఆర్ అంటూ నినాదాలు చేశారు.

చాట్రాయి : మండలంలోని చనుబండ కురమ సెంటర్‌లో వైసిపి నాయకులు డాక్టర్ కంచర్ల భాస్కరరావు ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కురమ అధ్యక్షులు కంచు శ్రీనివాసరావు, బన్నె రాంబాబు, కడగంచు సత్యం, బన్నె పిచ్చయ్య, రాజశేఖర్ రెడ్డి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : లక్ష్మీపురం, దర్భగూడెం గ్రామాల్లో జాతీయ రహదారిపై ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు సొసైటీ అధ్యక్షులు కొల్లూరి రాంబాబు, సర్పంచి సున్నం ఉషారాణి, ఎంపిటిసి సున్నం సురేష్, ఉప సర్పంచి రాఘవరెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టి.నరసాపురం : వైసిపి మండల కన్వీనర్ ఎస్‌విపికెహెచ్.శ్రీనురాజు ఆధ్వర్యంలో టి.నరసాపురం గాంధీ సెంటర్లో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మండలంలోని రాజుపోతేపల్లి, తెడ్లెం, బంధంచర్ల, కృష్ణాపురం, మక్కినవారిగూడెం, బొర్రంపాలెం, మల్లుకుంట గ్రామాల్లో వైసిపి నాయకులు వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వారిరెడ్డి మధు, దేవరపల్లి సీతారాం ప్రసాద్ పాల్గొన్నారు.

కుక్కునూరు: మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కుక్కునూరు ప్రధాన కూడలి, సంజీవనగర్‌లో ఉన్న వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.

నూజివీడు టౌన్: మాజీ ఎంఎల్ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నూజివీడు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో బ్రెడ్, పండ్లు, పాలు పంపిణీ చేశారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముదినేపల్లి: మండల కేంద్రమైన ముదినేపల్లితో పాటు మండలంలోని జానకిగూడెం, చిగురుకోట, వైవాక, శ్రీహరిపురం తదితర గ్రామాల్లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహాలకు పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దూలం వినయ్ కుమార్, ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆగిరిపల్లి: వైసిపి నాయకులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైసిపి గ్రామ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యులు ఎస్.గోపీనాథ్, వి.సక్కేశ్వరరావు పాల్గొన్నారు.

కాలేజీ ప్రాంగణం షెడ్డుకు వితరణ

ఉంగుటూరు: నారాయణపురం ఎస్ఎస్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కాలేజి ముఖద్వారం వద్ద ఐరన్ షెడ్డును రూ.2.20 లక్షల దాతల విరాళంతో అధునాతనంగా నిర్మించారు. చేబ్రోలుకు చెందిన లక్ష్మీ ఫౌల్ట్రీస్ అధినేత చినబాబు జ్ఞాపకార్థం అతని కుమారుడు, కుటుంబసభ్యులు వితరణ చేశారని ప్రిన్సిపల్ టికె.విశ్వేశ్వరరావు వెల్లడించారు. ఈ షెడ్డు నిర్మాణంతో ఎండ, వర్షానికి విద్యార్థులు రక్షణ పొందనున్నారు. కళాశాల దాతలు, ప్రముఖుల విగ్రహాలు కూడా ఇదే షెడ్డు కింద ఉండేలా ఆహ్లాదకరంగా నిర్మించారు. ఈ షెడ్డు నిర్మాణంతో కాలేజి కొత్త హంగులతో కళకళలాడుతోంది.

రైతులకు సూచనలు

చాట్రాయి: గత నాలుగు రోజులుగా తుఫాను కారణంగా కురిసిన అధిక వర్షానికి వరి, పత్తి, మినుము పంటలలో చేరిన వర్షపు నీటిని నిల్వ ఉండకుండా కాలువల ద్వారా తొలగించాలని నూజివీడు డివిజన్ ఎడిఎ జి.విద్యాసాగర్ రైతులకు తెలిపారు. మండలంలోని వరి పైరును మండల వ్యవసాయ అధికారి బి.శివశంకర్‌తో కలిసి నూజివీడు డివిజన్ వ్యవసాయ అధికారి జి.విద్యాసాగర్ సోమవారం పరిశీలించారు. వర్షపు నీరు నిల్వ ఉంటే పంటలు పాడవుతాయని, తెగుళ్ల వ్యాపిస్తాయని, అధిక నీటిని బయటకు కాలువల ద్వారా పంపించాలని అన్నారు. వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు

చాట్రాయి: రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డయేరియా, జ్వరాలు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలననుసరించి చాట్రాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని హెల్త్ వెల్నెస్ సెంటర్ల పరిధిలోని గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు డాక్టర్ ఎ.శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ ఎం.జ్యోతి తెలిపారు. వర్షాల కారణంగా నీటి కలుషితం జరిగే అవకాశం ఉన్నందున కాచి చల్లార్చిన నీటిని తాగాలని, వేడి వేడి ఆహార పదార్థాలు మాత్రమే భుజించాలని, ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలని ప్రజలను కోరారు.

స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా సత్యేంద్ర

భీమడోలు : ఎపి ప్రయివేటు, అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్, ఉంగుటూరు జోన్ అధ్యక్షులుగా భీమడోలు సత్యేంద్ర పాఠశాలకు చెందిన పోలిశెట్టి వెంకట సత్యనారాయణ(సత్యేంద్ర) ఎన్నికయ్యారు. అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం రాత్రి భీమడోలులో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ఎన్నికను చేపట్టారు. దీనిలో భాగంగా అధ్యక్షులతో పాటు కార్యదర్శిగా గొల్లగూడెం సూర్య పాఠశాలకు చెందిన వేముల చైతన్య, కోశాధికారిగా చెట్టున్న పాడు ఎస్ఎల్‌జి పాఠశాలకు చెందిన వినోద్ ఎంపికయ్యారు. భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ యలమర్తి రవీంద్ర కుమార్ అభినందించారు.

సక్రమంగా సేవలందించకపోతే చర్యలు

కొయ్యలగూడెం : ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు సత్వర చర్యలు అందించకపోతే చర్యలు తప్పవని కొయ్యలగూడెం మండల పరిషత్ అధ్యక్షులు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గంజిమాల రామారావు హెచ్చరించారు. ఎంపిపి రామారావు ఒపిని, వార్డును పరిశీలించి సున్నితంగా సిబ్బందిని మందలించారు.

చలపతిరావు దాతృత్వం అభినందనీయం

టి.నరసాపురం : మాజీ జెడ్‌పిటిసి సభ్యులు నల్లూరి చలపతిరావు దాతృత్వం అభినందనీయమని పోలవరం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు అన్నారు. మాజీ జడ్‌పిటిసి సభ్యులు నల్లూరి చలపతిరావు తల్లి జ్ఞాపకార్థం కొవ్వూరుకు చెందిన పాలడుగుల సులోచనారాణి తన భర్తను కోల్పోయి ఇద్దరు పిల్లల చదువు నిమిత్తం వారికి ఫీజులు కట్టలేని ఆర్థిక ఇబ్బందులతో సహాయం కోరడంతో స్పందించిన చలపతిరావు ఇద్దరు కుమార్తెలు చదువు నిమిత్తం రూ.62 వేల 5 వందల నగదు చెక్కును సోమవారం ఎంఎల్ఎ చిర్రి బాలరాజు చేతుల మీదుగా అందజేశారు.

అనారోగ్య బాధితునికి పించన్ అందజేత

దెందులూరు: పోతునూరు గ్రామానికి చెందిన దేవినేని సత్యం అనారోగ్య కారణంగా విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో పోతునూరు గ్రామ సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు విజయవాడలోని ఆసుపత్రికి జోరున వర్షంలోనూ, వరద నీటిలో సైతం వెళ్లి పించన్‌ను సత్యంకు అందజేశారు.

గోడ కూలి వృద్ధుడు మృతి

ఏలూరు స్పోర్ట్స్ : నాణ్యతలేని గోడకు ఏర్పాటుచేసిన సెంట్రింగ్‌ను తొలగిస్తున్న సమయంలో ఆ గోడ కూలి పనిచేస్తున్న కోటేశ్వరావు అనే వృద్ధుడు మృతిచెందిన ఘటన ఏలూరు నగరంలో చోటుచేసుకుంది. నాణ్యత లోపంతో గోడ ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో వృద్ధుడు మృతి చెందాడు. దీనిపై మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మారని ఆర్‌బికె పేరు..!

ప్రజాశక్తి - కామవరపుకోట



పాత పేరుతో అలాగే ఉన్న బిల్డింగ్

కొత్త ప్రభుత్వం కొలువు తీరిన తరువాత రాష్ట్రంలో ఉన్న అన్ని రైతు భరోసా కేంద్రాల పేరుని రైతుసేవా కేంద్రలుగా మారుస్తూ గత జూలై నెలలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు పేరును మార్చాల్సిన అధికారుల అలసత్వం కారణంగా ప్రభుత్వ ఆదేశాలు అమలు కావడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని వీరిశెట్టిగూడెం గ్రామంలోని రైతు భరోసా కేంద్రం పేరును ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రైతు సేవా కేంద్రంగా మార్చకుండా ఇంకా రైతు భరోసా కేంద్రంగానే దర్శనం ఇస్తుంది. దీంతో ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు అమలు కాని దుస్థితి గ్రామంలో నెలకొందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చి సుమారు రెండు నెలలు అవుతున్నా ఇప్పటికీ పేరు మార్చకుండా అలాగే ఉంచడం వారి నిర్లక్ష్య ధోరణికి అద్దం పడుతుందని గ్రామస్థులు అంటున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారుల వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ఉత్తర్వులు అమలు చేయడం లేదు



కంటూరి కార్తీక్, స్థానికుడు వీరిశెట్టిగూడెం

ప్రభుత్వ ఉత్తర్వులు అమలు కాకపోవడం విచారకరం. ప్రభుత్వాధికారులు అలసత్వం లేకుండా పనిచేయాలి, భవిష్యత్‌లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకొని, వెంటనే పేరును మార్చాలి.



పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచి

నూతన వంతెన నిర్మాణం

ముసునూరు: ఎన్నో ఏళ్ల తరబడి ఉపయోగకరంగా లేని వంతెన నిర్మాణం నేడు గ్రామ సర్పంచి కొండేటి విజయలక్ష్మి బాబి ఆధ్వర్యంలో నూతన వంతెన నిర్మాణం చేపట్టారు. సోమవారం మండల కేంద్రమైన ముసునూరు గ్రామంలోని పాత గ్రామపంచాయతీ దగ్గర్లో ఉన్న ఎస్‌సి, బిసి, ఒసి మూడు వర్గాల ప్రజలు నడిచే ప్రదేశంలో అధిక వర్షాల వల్ల పాత వంతెన పాడైపోవడంతో, ఆ ప్రదేశంలో సుమారు రూ.లక్ష వరకు ఖర్చుపెట్టి పంచాయతీ రాజ్ ఎఇ ఆధ్వర్యంలో నూతన వంతెన నిర్మాణం చేపట్టారు. దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ ఉపసర్పంచి తోట శ్రీనివాసరావు, నూజివీడు నియోజకవర్గం టిడిపి నాయకులు కొండేటి ఉదయ్ కిరణ్, ఎంపిటిసి సభ్యులు చీలి లక్ష్మి, జడ్‌పిహెచ్ఎస్ స్కూల్ ఛైర్మన్ నక్క యాహాన్, వార్డు సభ్యులు రెడ్డి కృష్ణ, గారపాటి నరసింహారావు ఉన్నారు.

బూస్టర్ డోస్‌లు వేయాలి



పంటలను పరిశీలిస్తున్న అధికారులు

ఆగిరిపల్లి: రైతులందరూ తమ పొలాల్లో వున్న అధిక నీరు వెంటనే తీసివేసి పంటలు పాడవకుండా బూస్టర్ డోస్‌లను వేయాలని ఆగిరిపల్లి మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు పి.చెన్నారావు, కె.జ్యోతి ప్రియాంకలు కోరారు. మండలంలోని కనసానపల్లి, ఈదర, కొత్త ఈదర గ్రామాలలోని వర్షాలకు దెబ్బతిన్న వరి, మామిడి, ఆయిల్‌పామ్, మినుము, కాకర, పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. కనసానపల్లి మాజీ సర్పంచి బాయన శేషగిరిరావు, గ్రామ ప్రముఖులు అమ్మిశెట్టి సంజీవరావు, బజారు రాంబాబు పాల్గొన్నారు.

ఎఓ వెంకటేవష్‌కు సన్మానం

ఉంగుటూరు: మండల వ్యవసాయ అధికారిగా పనిచేసి బదిలీపై వెళ్లిన ఎఓ వెంకటేష్‌ను పురుగుమందులు, ఎరువుల డీలర్లు, రైతులు ఆదివారం రాత్రి ఉంగుటూరులో సన్మానించారు. సభకు భీమడోలు ఎడిఎ ఉషారాజకుమారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఒరిజినల్ దస్తావేజులు పత్రములు పోయినవి

ఏలూరు పత్తేబాద రైతు బజార్ వద్ద ఒరిజినల్ ఇంటి దస్తా వేజు పత్రాలు డాక్యుమెంట్ నెంబర్ 3001/2016 గల పత్రాలు ది.15.08.2024 న పోయినవి.ఎవరికైన దొరికిన ఎడల ఈ అడ్రస్ కు సంప్రదించగలరు.గండి కోట లక్ష్మీ w/o వెంకటరమణ, శాంతి నగర్, వాటర్ ట్యాంక్ వద్ద ఏలూరు, ఏలూరు జిల్లా ఆంధ్రప్రదేశ్.
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
6302850552
గమనిక : పత్రాలు అందించిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

బాండ్ పోయినది

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, జోగా శ్రీనివాస్, S/o. జోగ తాతబ్బాయి, 29-8-2024వ తేదీన బ్యాంక్‌కు వెళుతుండగా నా డాక్యుమెంట్ బాండ్ పోగొట్టుకొంటిని.
A/c. No. 3267170319
MMDC: 5589864930, Bond No.353557
ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది అడ్రస్‌కి తెలియజేయగలరు.

జోగా శ్రీనివాస్
చాణిక్యపురి కాలనీ 2వ రోడ్, ఏలూరు
సెల్: 9347575109

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, చాగల్లు మండలం, కలవలపల్లి గ్రామం, డోర్ నెం. 5-4, ప్రస్తుతం పశ్చిమగోదావరి జిల్లా, కాళ్ళ మండలం, జువ్వలపాలెంకి చెందిన బొచ్చు నీలవేణి, W/o. బొచ్చు శివ అను నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెం. N2776228, ది. 20-08-2024వ తేదీన జువ్వలపాలెం నుండి కాళ్ళ మీసేవ సెంటర్‌కు జిరాక్స్ తీయుట నిమిత్తం మోటారు సైకిల్‌పై వెళ్ళుచుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్టు ఉన్న కవరు మార్గ మధ్యలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

బొచ్చు నీలవేణి, W/o. శివ
జువ్వలపాలెం, కాళ్ళ మండలం, ప॥గో॥జిల్లా
సెల్: 94922 81113

ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P. No. 16/2024

Between:
1. పులపర్తి వీరస్వామి, తండ్రి: సత్యనారాయణ, పడమటిపాలెం, మొగల్తూరు మండం, ప॥గో॥జిల్లా.
2. శ్రీమతి పులపర్తి లక్ష్మి సునీత, భర్త: వీరస్వామి, పడమటిపాలెం, మొగల్తూరు మండలం, ప॥గో॥జిల్లా. **-పిటిషనర్స్**

అండ్

కొత్తపల్లి సూర్యనారాయణ మరియు 20 మంది వగైరా **-రెస్పాండెంట్స్**

పై నంబరు ఇన్సాల్వెన్సీ పిటిషన్‌లో పిటిషనర్స్ వారికి గల బాకీలను తీర్చలేని పరిస్థితులలో 21 మంది రెస్పాండెంట్లు పై డేటార్ ఇన్సాల్వెన్సీ పిటిషనును దాఖలు చేసియున్నారు మరియు సదరు ప్రొవిన్సియల్ ఇన్సాల్వెన్సీ ఆక్ట్ సెక్షన్ 31 (1) ప్రకారం జనరల్ ప్రొటెక్షన్, వగైరా పరిహారాలు కోరుచూ దాఖలు చేసియున్నారు. దానిపై శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు పైన తెలిపిన ప్రకారం 21 మంది రెస్పాండెంట్లుకు గాని, మరి ఏ ఇతరులకు గాని ఏమైన అభ్యంతరములు ఉన్న యెడల **ది. 12-09-2024 సం॥ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** శ్రీకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి పై పిటిషన్ నందు ఏమైన అభ్యంతరములు ఉన్న యెడల తెలియజేసుకొనవలెను. లేని యెడల పై పిటిషన్‌లో మీ పరోక్షమున తీర్పు చెప్పబడును. దర్మిల వచ్చే ఆక్షేపణలు ఏమి పిటిషనర్లును బైండ్ చేయవని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

మిరియాల కొండలరావు, *B.L.,*
నరసాపురం — అడ్వకేట్, నరసాపురం
తేది: 31-8-24 — సెల్: 98486 55345

In the Court of the Senior Civil Judge, Tanuku
I.P. NO. 26/2024

Between:
Karri Anitha Sai Krishna and another ***...Petitioner***
AND
Pasupuleti Nageswara Rao and 20 Others ***...Respondents***

Petitioners:
1. Karri Anitha Sai Krishna
2. Karri Mani Deepa ***...Petitioners***

AND

Respondents:

1. Pasupuleti Nageswara Rao, S/o. Satyanarayana, Male, 36 years, Business, Kothapeta, Undrajavaram (V), (M), E.G.Dt. **(R-1)**
2. M.V.V.S.D.Prasad @ Balaji, Male, 38 years, Business, K.Savaram Village, Undrajavaram Mandal, E.G.Dt. **(R-2)**
3. Yedidi Srinivasu, male, 39 years, Business, Near Yetigattu, Pendyala Village, Kovvur Mandal, E.G.Dt. **(R-3)**
4. Singuluri Ramesh, male, 39 years, Business, Near Yetigattu, Pendyala Village, Kovvur Mandal, E.G.Dt. **(R-4)**
5. Mallidi Raju, male, 25 years, Business, Samisragudem Village, Nidadavole Mandal, E.G.Dt **(R-5)**
6. Sanapathi Srinivasu, male, 35 years, Business, D.No. 3-25, Near Railway under ground bridge, Kaldari Village, Undrajavaram Mandal, E.G.Dt. **(R-6)**
7. Relli Naga Raju, male, 30 years, Business, D.No. 3-25, Kapavaram Village, Peravali Mandal, E.G.Dt **(R-7)**
8. Relli Triveni, female, 35 years, Business, D.No. 3-11, Kapavaram (V), Peravali Mandal, E.G.Dt **(R-8)**
9. Venkanna, male, 50 years, Business, D.No. 1-11, Prathipadu Village, Pentapadu Mandal, E.G.Dt **(R-9)**
10. Gollapalli Ramachandra Rao, male, 42 years, Business, Gowry Travels, Akshya Nagar, Old Town, Tanuku, W.G.Dt **(R-10)**
11. Suresh Saho, male, 28 years, Business, D.No. 1-32, Pasalapudi Village, Undrajavaram Mandal, E.G.Dt **(R-11)**
12. Maganti Kavitha Kumari, female, 45 years, Business, D.No. 12-1, Near Ramugari Shop, East Vipparru Village, Iragavaram Mandal, W.G.Dt. **(R-12)**
13. Siva Prasad, male, 40 years, Business, D.No. 6-15, Vasavi mata temple, Penugonda Village, Iragavaram Mandal, W.G.Dt. **(R-13)**
14. Saladi Durga Pavan Kishore, male, 20 years, Business, D.No. 2-20, Arya Vysya Kalyanamandapam Street, East Vipparru Village, Iragavaram Mandal, W.G.Dt **(R-14)**
15. Thota Durga Prasad, male, 22 years, Business, Kondalamma puntha Road, Sajjapuram, Tanuku, W.G.Dt. **(R-15)**
16. Vivek, male, 25 years, Business, D.No. 13-45, Near Subrahmanya Swamy temple, Main Road, Attili Village & Mandal, W.G.Dt **(R-16)**
17. Pothula Alivelu, female, 45 years, Business, Near Mutyalamma Temple, 3rd left, K.Savaram Village, Undrajavaram Mandal, E.G.Dt **(R-17)**
18. Maganti Bharath Kumar, male, 25 years, Business, D.No. 12-13, Near Ramu gari Shop, East Vipparru Village, Iragavaram Mandal, W.G.Dt **(R-18)**
19. Addala Sai, male, 22 years, Business, D.No. 3-42, Cheruvu Gattu, East Vipparru Village, Iragavaram Mandal, W.G.Dt **(R-19)**
20. Sai Balaram, male, 35 years, Busines, D.No. 13-51, Kakaraparru Village, Peravali Mandal, E.G.Dt **(R-20)**
21. The Official Receiver, West Godavari District, Eluru **(R-21)**

యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, పై నెంబరు I.P. గ్రంథములో పిటిషనర్‌లు అయిన కర్రి అనిత సాయి కృష్ణ మరియు కర్రి మణి దీప లు తమను ఇన్‌సాల్వెంట్‌లుగా డిక్లేర్ చేయమని పై నెంబరు I.P. గ్రంథము దాఖలు చేసి ఉన్నందున ఎవరికైన ఏవిధమైన అభ్యంతరాలు ఉన్న యెడల **ది. 03-10-2024వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియపరచుకోవలసినదిగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

NEELAM HARISH NAIDU
Place: Tanuku — Advocate, Tanuku
Date: 31-8-2024 — Cell: 9293222187

ప్రకటన
మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియరు సివిలు జడ్జి వారి కోర్టు
I.P. No. 28/2023

Between:
శ్రీ కూసంపూడి మోహను **-పిటీషనరు**
AND
శ్రీ దాసరి సత్యనారాయణ & 20 అదర్సు **-రెస్పాండెంట్సు**

To:
R-10: శ్రీ కన్నాజి అప్పారావు, S/o. తాతారావు, డో.నెం. 16-2, నిడమర్రు, నిడమర్రు మండలం.

పై నెంబరు గ్రంథములో మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపియున్నప్పటికినీ మీరు తీసుకోవటం లేద అని శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా **ది. 12-9-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేక ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకోవచ్చును. లేనియెడల మీపై పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్పు చెప్పబడును.

MARAPATLA ARJAYYA (AJAY)
Advocate, Tadepalligudem
Date: 02-09-24 — Cell: 9702331640

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు, తాడేపల్లిగూడెం
I.A. No. 246/2024 in O.S. 126/2017

Between:
Petitioner: Dusanapudi Lakshminarayana and Another
Respondents: Reddi Saraswathi and Others
To:
Respondent No-4: Maddula Subhadra, W/o. Guneswara Rao, Door No. 12-28/1/2, D.S.Cheruvu, Subbaraopeta, Tadepalligudem, TPG SCJC.
Respondent No-5: Maddula Guneswara Rao, S/o. Nageswara Rao, Door No. 12-28/1/2, D.S.Cheruvu, Subbaraopeta, Tadepalligudem, TPG SCJC.
Respondent No-6: Kokku Naga Anjaneyulu, S/o. Nageswara Rao, Door No. 11-30/13/1, Ramachandraraopeta, Tadepalligudem, TPG SCJC.
Respondent No-7: Paibonu Malleswara Rao, S/o. Subbarayudu, D.No. 17-21-1, Chennareddy Street, Savitrupeta, Tadepalligudem, TPG SCJC.

పై నెంబరు I.A. No. 246/2024 Order 1 Rule C.P.C. Petition లో రెస్పాండెంట్స్‌కు ఎన్నిసార్లు నోటీసులు పంపినను సదరు పిటిషన్ సంగతులు తెలిసి యుండి సదరు నోటీసులు తీసుకొనకుండా Evade చేయుచున్నందున Substituted Service ద్వారా అమలు జరుపుటకు ఉత్తర్వులు యిచ్చి **ది. 09-09-2024 కి వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు వాయిదా రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు పై నెంబరు పిటిషను తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

PASUPULETI SRINIVAS
Advocate for Petitoners
Tadepalligudem — Tadepalligudem
Date: 30-08-2024 — Cell: 98482 70282

వేలం ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. No. 24 of 2017 in O.S. No. 176 of 2010

Between:
రేపాక సత్యానందం ***-పిటిషనర్/ D.Hr./వాది***
అండ్
కోట్ల సత్యవాణి, వగైరా ***-రెస్పాండెంట్లు/ J.Drs. /ప్రతివాద్లు***

పై నంబరు వారంటు గ్రంథములో D.Hr. కి రావలసిన డిక్రీ బాకీని, ఖర్చులు మరియు వడ్డీతో సహా రాబట్టుకొనుటకు గాను ఒరిజినల్ బారోవర్ అయిన 1వ J.Dr. కి భర్త గారున్ను, 2 మరియు 3 J.Drs. లు తండ్రి గారు అయినటువంటి లేటు కోట్ల వెంకట రామ్మోహనరావు గారి తాలూకు E.P. షెడ్యూలు దాఖలా స్థిరాస్తి వారసత్వపు రీత్యా 1 to 3 J.Drs. కి సంక్రమించి వారి స్వాధీనంలో గల E.P. షెడ్యూలు స్థిరాస్తిని **ది. 13-09-2024 సం॥ తేదీని ఉదయం గం॥ 10.30 ని॥** లగాయతు పై కోర్టు వారి ఎదుట వేలం పాట వేయబడును. కావున వేలం పాటలో పాల్గొనదలచినవారు శ్రీ కోర్టు వారి యెదుట హాజరై వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరం

పశ్చిమగోదావరి జిల్లా, నరసాపురం మండలం, నరసాపురం సబ్-రిజిష్టరర్ ఆఫీసులో చేరిన నరసాపురం పట్టణం, నరసాపురం మునిసిపల్ లిమిట్స్‌లోని 7వ వార్డులోని డోర్ నెం. 4-4-45 రు (సమీప డోర్ నెం. 4-4-44రు) గల 656 చ॥గ॥ స్థలము అందులోని Upstair బిల్డింగ్‌కు హద్దులు.

తూర్పు: పాలెపు బోగానంద గంగాధరరావు గారి గోడ. **పడమర:** ఆత్కూరి శ్రీనివాసమూర్తి మరియు ఇనుకొండ వెంకటేశ్వర్లు గార్ల స్థలం. **ఉత్తరం:** పోలిశెట్టి శ్రీనివాసరావు, కోటిపల్లి అమ్మన్న రాజు మరియు ముచెర్ల కృష్ణ వగైరాల స్థలం. **దక్షిణం:** వై.యన్.కాలేజి రోడ్డు.

ఈ హద్దుల మధ్య 656 చ॥గ॥ స్థలమును అందులోని Upstair బిల్డింగ్‌ను సదరు బిల్డింగ్‌ను అంటియున్న యావత్తు గృహోపకరణములతో సహా వేలం కావలసియున్నది.

D.Hr. Value: Rs. 15,00,000/-
Amina Value: Rs. 1,90,00,000/-

పుప్పాల వెంకట కృష్ణారావు, *B.Com, BL*
నరసాపురం — అడ్వకేట్, నరసాపురం
తేది: 31-08-2024 — సెల్: 9441902495

మహారాజశ్రీ ఏలూరు ప్రధాన సివిల్ జడ్జి సినియర్ డివిజన్, ఏలూరు
EP. 32/2021 in O.S. 90/2018

Between:
నార్ల విష్ణు కుమార్ ...D.H.R/ plaintiff
మరియు
ప్రసాదం రాంబాబు (Died) & Others ...JDRs

JDR No.6 :
ప్రసాదం నాగలక్ష్మి,
D/o.late ప్రసాదం రాంబాబు,
R/o.D.No.14-67,
మాదేపల్లి రోడ్, ఇందిరా కాలనీ,
వెంకటాపురం పంచాయితి, ఏలూరు మండలం.

పై D.H.R దాఖలు చేసిన E.P. లో మీ యొక్క హాజరు నిమిత్తం ది. 19-9-2024 ఉ॥10.30 కు వాయిదా అయి ఉన్నది. కావున మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. కానీ ఎడల పై నెంబరు E.P మీ పరోక్షమున విచారించ బడునని తెలుసుకొనగలరు.

బి.కుమార్
ఏలూరు — అడ్వకేట్ for D.H.R, తూర్పు వీధి,
తేది:02-09-2024 — ఏలూరు-534001.

ప్రకటన
మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ఏలూరు
E.A. 8/2024, E.P. 5/2019 in O.S. 47/2018

బిట్వీన్:
మల్లిడి సునీల్‌రెడ్డి ***-డిక్రీ హోల్డర్***
మరియు
కలిమెల కిషోర్‌బాబు, S/o. జోసఫ్, వ్యాపారం, R/o. Opp. ఫైర్‌స్టేషన్, నరశింహారావుపేట, ఏలూరు, ప॥గో॥జిల్లా

1) కలిమెల కిషోర్‌బాబు, S/o. జోసఫ్, హిందు, పురుషుడు, వయస్సు 39 సం॥లు, బిజినెస్, R/o. 1st Road, పోస్టల్ కాలనీ, గోవిందరాజపురం, హౌసింగ్ కాలనీ, ఏలూరు, ఏలూరు జిల్లా. ***...జడ్జిమెంటు డెటార్***

పై నెంబరు E.P. లో కోర్టు వారు నిర్ణయించిన ప్రారంభ ధరను తగించమని కోరుచూ పిటీషను దాఖలు చేసినారు. సదరు పిటీషను ది. 29-8-2024వ తేదీన 1వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం వాయిదా వేసినారు. కావున 1వ రెస్పాండెంటు అయిన కలిమెల కిషోర్‌బాబు పై కోర్టు వారి ఎదుట **ది. 06-9-2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు** హాజరు కావలెను. లేని ఎడల రెస్పాండెంటు పరోక్షంలో సదరు పిటీషను తీర్మానించబడును.

షెడ్యూలు: ఏలూరు జిల్లా, ఏలూరు టౌన్, పోస్టల్ కాలనీలోని గోవిందరాజపురం, హౌసింగ్ కాలనీ, శ్రీ శ్రీనివాసా కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లే-అవుట్ నెం. 33/73లోని ఫ్లాట్ నెం. 130 in R.S. No. 119/2 లో 348-0-0 చ॥గ॥ల స్థలం, అందులో గల ఆర్.సి.సి. బిల్డింగుకు హద్దులు.

తూర్పు: ఫిషరీస్ డిపార్టుమెంటు వారి స్థలం. **దక్షిణం:** ప్లాటు నెం. 129, **ఉత్తరం:** రోడ్డు. **పడమర:** రోడ్డు.

బి.గౌరీశంకర్, శ్రీమతి ఎ.శోభారాణి
ఏలూరు — ఎ.వి.ఎస్.సూర్యారావు
ది.02-9-24 — అడ్వకేట్స్, ఏలూరు

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 127/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
ఆరేపల్లి లీలావతి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: ఆరేపల్లి లీలావతి, W/o. రాఘవులు, డోర్ నెం. 3-135, 4వ బ్లాక్, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల శ్రీనివాస్, S/o. భాస్కరరావు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 05-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 01-09-2024 — ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 235/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం **-వాది**
అండ్
బోళ్ళ సుబ్రహ్మణ్యం అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**

సమన్స్ టు:
D-1: బోళ్ళ సుబ్రహ్మణ్యం, S/o. మోహనరావు, డోర్ నెం. 3-75, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల అశ్వనికుమార్, S/o. భాస్కరరావు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అడిషినల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 05-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం — నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 01-09-2024 — ఫోన్: 08814-274628